

ఎస్సై. సిహెచ్ వెంకటేశ్వర్లను శాలువాలతో సన్మానించిన సర్పంచులు

నార్కట్ పల్లి, నవంబర్ 5(ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి మండల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐ.గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. వెంకటేశ్వర్లను ,మర్యాద పూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు 2లో



శుక్రవారం 06 నవంబర్ 2026 పేజీలు:19

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు తృటిలో తప్పిన ప్రమాదం

వరుస ప్రమాదాల్లో ప్రభుత్వ విప్ వేముల వీరేశం వాహనాలు..

- సర్వసాధారణం అంటూ జనగాం

బయలుదేరిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ నవంబర్ 5

(ప్రజా జ్యోతి ప్రతినిధి)

కట్టంగూరు మండలం అన్నారం గ్రామం సమీపంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రయాణిస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. నకిరేకల్ నుంచి చినకాపర్తి గ్రామానికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు ధ్వంసమైంది. అయితే ఎమ్మెల్యే వేముల వీరేశంకు తృటిలో ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.





నల్లగొండ నవంబర్ 5

(ప్రజా జ్యోతి ప్రతినిధి:)



ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వరుసగా రెండు ప్రమాదాలు ఎదురైనట్లు సమాచారం. కట్టంగూరు మండలం అన్నారం వద్ద ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని మరో కారు ఢీకొన్న ఘటన నుంచి బయటపడిన అనంతరం, చిట్యాలకు చెందిన ఓ నాయకుడి కారులో ఎమ్మెల్యే బయలుదేరారు.అయితే చిట్యాల సమీపంలో ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు ఓ లారీని ఢీకొన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ఎడమవైపు, ముఖ్యంగా డ్రైవర్ సీటు వైపు భాగం భారీగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం డ్రైవర్ పక్కన కుడివైపు సీటులో కూర్చున్నట్లు సమాచారం.

వివరాలు 2లో

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- వాటర్ స్ట్రెస్ గ్రామాలను నవంబర్‌లోనే గుర్తించాలి
- హాస్టళ్లు,రెసిడెన్షియల్ పాఠశాలలకు 15 రోజుల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు- వారం రోజుల్లో గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 05(ప్రజా జ్యోతి):

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.నీటి కొరత ఎదుర్కొనే గ్రామాలను నవంబర్ నెలలోనే గుర్తించి,సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.తాగునీటి సరఫరాతో పాటు నీటి శుద్ధి, క్లోరినేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని





సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, ఆవాసాల వారీగా తాగునీటి పరిస్థితిని అంచనా వేసి గ్రీన్, ఎల్లో, రెడ్ కేటగిరీలుగా విభజించాలని తెలిపారు.

వివరాలు 2లో

డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి 'ఇందిరమ్మ ఇళ్లు - మహాత్మా జ్యోతిరావు పూలే కాలనీ'గా నామకరణం

నేడు మంత్రుల చే 560 లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ

కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సమీక్ష

మిర్యాలగూడ, నవంబర్ 05,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం సమీపంలో నూతనంగా నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నేడు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)తన క్యాంపు కార్యాలయం లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రుల రాక కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు, ముఖ్యంగా ఇళ్లను పొందనున్న లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కాలనీలో అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితరసదుపాయాలను పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు బాధ్యతతో



వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరారు.ఇందిరమ్మ ఇళ్లు – మహాత్మ జ్యోతిరావు పూలే కాలనీ గా నామకరణం : ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ జిల్లా కలెక్టర్ పి చంద్రశేఖర్ తో మాట్లాడి వెంకటాద్రిపాలెం సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ కాలనీ కి ' ఇందిరమ్మ ఇళు ్ళ – మహాత్మ జ్యోతిరావు పూలే కాలనీ 'గా నామకరణం చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.ఈ సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, ఇన్‌చార్జి డీఎస్పీ జి.రవి, మున్సిపల్ కమిషనర్



శ్రీజారెడ్డి, విద్యుత్ డి ఇ శ్రీనివాస్ చారి,తోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా వ్యవస్థల ద్వారా నీటి సరఫరా, స్థానిక నీటి వనరుల లభ్యతను పరిశీలించి, సమస్యలు లేని ప్రాంతాలు, స్వల్ప ఇబ్బందులు ఉన్న ప్రాంతాలు, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రాంతాలను గుర్తించాలన్నారు. మండలాలు, గ్రామాల వారీగా చేపట్టాల్సిన పనులు, వాటి అంచనా వ్యయాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశించారు.

హాస్టళ్లకు 15 రోజుల్లో తాగునీటి సౌకర్యం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలకు 15 రోజుల్లోగా మిషన్ భగీరథ కనెక్షన్లు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కనెక్షన్లు లేని సంస్థలకు ప్రత్యామ్నాయంగా తాగునీరు సరఫరా చేయాలని, అవసరమైన చోట సంపులు, సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

నీటి వృథాను అరికట్టాలి

మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటిలో సుమారు 20 నుంచి 25 శాతం వరకు వృథా అవుతున్నట్లు తన పరిశీలనలో గుర్తించానని కలెక్టర్ తెలిపారు. దీనిపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసి వాస్తవ పరిస్థితిని వారం రోజుల్లో నివేదించాలని ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి పైపులైన్ల ద్వారా నీరు వృథాగా డ్రైనేజీల్లోకి వెళ్తున్న ప్రాంతాలను గుర్తించి, లీకేజీలను తక్షణమే అరికట్టాలన్నారు.

ప్రతి గ్రామంలో ట్యాంకర్ అందుబాటులో ఉండాలి

అత్యవసర పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు ప్రతి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్, ట్యాంకర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనిచేయని ట్యాంకర్లు, ట్రాక్టర్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని, అవసరమైతే అద్దెకు తీసుకునేందుకు తగిన కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

భూగర్భ జలాలపై నిరంతర పర్యవేక్షణ

జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితిపై ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదిక సమర్పించాలని గ్రౌండ్ వాటర్ అధికారులను ఆదేశించారు. నీటి వనరుల లభ్యత, బోరుబావుల పరిస్థితి, అవసరమైన మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ భవనాల వద్ద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, బోరుబావుల పునరుద్ధరణకు రీచార్జ్ నిర్మాణాలు, సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వీటిని చేపట్టాలన్నారు.

శాఖల సమన్వయంతో వారానికోసారి సమీక్ష

మిషన్ భగీరథ, విద్యుత్, సాగునీటి, పంచాయతీరాజ్, భూగర్భ జలాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా నీటి పంపింగ్ నిలిచిపోకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి వారం సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా,సమస్యలు, పరిష్కారాలపై సమీక్షించాలని తెలిపారు.నీటి పొదుపుపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు బోరుబావుల తవ్వకాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య,జడ్పీ సీఈఓ శిరీష,డీపీఓ యాదగిరి,మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, డీడబ్ల్యూఓ నరసింహారావు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లను శాలువాలతో సన్మానించిన సర్పంచులు

మొదటిపేజీ తరువాయి

సన్మానించిన వారిలో చెర్వుగట్టు సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య ,ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి(కిట్టు),నెమ్మాని సర్పంచ్ కర్నాటి వెంకన్న ,అమ్మనబోలు సర్పంచ్ కొంపెల్లి సైదులు ,తిరుమలగిరి సర్పంచ్ బోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూశాంతిభద్రతల పరిరక్షణలో వారి సేవలు విజయవంతంగా కొనసాగాలని వారు కోరారు.

వరుస ప్రమాదాల్లో ప్రభుత్వ విప్ వేముల వీరేశం వాహనాలు..

మొదటిపేజీ తరువాయి

ఒకే రోజు వరుసగా రెండు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం ఎలక్ట్రిక్ వాహనంలో జనగామకు బయలుదేరినట్లు సమాచారం.

వివిధ పార్టీల నుంచి యువత బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బొల్లం- బిఆర్ఎస్ పార్టీ పై విశ్వాసం, కెసిఆర్ పై నమ్మకంతోనే పార్టీలో చేరికలు - యువత ఇదే ఉత్సాహంతో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్





కోదాడ టౌన్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):

ఈరోజు కోదాడ పట్టణ పరిధిలోని 18 వ వార్డు నందు గల యువత వినయ్, మీసాల నాని, రాము, సతీష్, వేణు, మణికంఠ, రాకేష్,పవన్, నవీన్ వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని వాటిని అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రైతులు, పేదలు, మహిళలు, యువతకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు నిధులు నిలిచిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఖమ్మం-నల్గొండ- వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత ఉత్సాహంతో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు కృషి చేయాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అక్రమాలు..... - అర్హులకు అన్యాయం

- ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్, బీజేపీ సర్పంచుల నిరసన

ఆత్మకూర్ ఎం నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశాన్ని బహిష్కరిస్తూ బీఆర్ఎస్, బీజేపీ సర్పంచులు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, గీత కార్మికుల పెన్షన్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు కాకుండా ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని వారు ఆరోపించారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ....గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ఇష్టానుసారంగా పథకాలు కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై స్థానిక ఎంపీడీఓ ను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని,గీత కార్మికుల పెన్షన్లు కూడా నిజమైన అర్హులకు అందలేదని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల, రాఘవాపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్, కాప్రాయిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి, మోదుగుబావిగూడెం సర్పంచ్ కట్టెకోలా శ్రీహరి, తుక్కాపురం సర్పంచ్ సంగపాక శ్రీవాణి, పుల్లాయిగూడెం సర్పంచ్ నర్రంల రామలింగయ్య తదితర సర్పంచులు పాల్గొన్నారు.



తుల్జా భవానీ అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, నవంబర్ 5, (ప్రజా జ్యోతి) :

ప్రతి ఒక్కరూ తుల్జా భవానీ అమ్మవారి ఆశీస్సులు పొందుతూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.గురువారం పీఏ పల్లి మండలం పాలపట్టి తండాలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ తుల్జా భవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆధ్యాత్మికత మనిషిలో సత్ప్రవర్తన, మంచి ఆలోచనలు, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. తుల్జా భవానీ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లగురి



వల్లపు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రెటినేని ముత్యపు రావు, సర్పంచులు రైనబోయిన శ్రీను, కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల రాజేందర్ రెడ్డి, ఆడెపు నగేష్, రమావత్ కిషన్, హన్మ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, మునగాల అంజిరెడ్డి, మద సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, వంగల కృష్ణారెడ్డి, గోలి గిరి, ఎర్ర యాదగిరి, కర్నాటి రవికుమార్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

శుక్రవారం 06 నవంబర్ 2026

మాలలకు 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం తీవ్ర అన్యాయం

- రోస్టర్ విధానాన్ని సవరించకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతాం


- మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి హెచ్చరిక

దేవరకొండ, నవంబర్ 5, (ప్రజా జ్యోతి) :

100 పాయింట్ల రోస్టర్ విధానంలో ఎస్సీ గ్రూప్-3 పరిధిలోని మాల, మాల అనుబంధ కులాలకు 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం తీవ్ర అన్యాయమని మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కేటగిరీలకు 20వ పాయింట్‌లోపే అవకాశాలు కల్పించి, మాలలకు మాత్రం 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వర్గీకరణ అనంతరం మాల విద్యార్థులు విద్యాసంస్థల్లో ప్రవేశాల విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారని, ఉద్యోగ నోటిఫికేషన్లలో మాల నిరుద్యోగులకు అవకాశాలు తగ్గిపోతున్నాయని, ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న మాల ఉద్యోగులకు పదోన్నతుల విషయంలోనూ అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.

రోస్టర్ పాయింట్ల కేటాయింపులో అసమానతలు

ప్రస్తుతం 22 పాయింట్ల వరకు ఉన్న రోస్టర్ కేటాయింపులను పరిశీలిస్తే.. ఓసీ కేటగిరీకి 1, 3, 5, 11, 12, 13, 21 పాయింట్లు, ఈడబ్ల్యూఎస్‌కు 9, 17, ఎస్టీకి 8, 15, బీసీ-ఏకు 4, 20, బీసీ-బీకి 10, బీసీ-సీకి 14, బీసీ-డీకి 18, బీసీ-ఈకి 19 పాయింట్లు కేటాయించారని తెలిపారు. ఎస్సీ గ్రూప్-1కు 7వ పాయింట్, ఎస్సీ గ్రూప్-2కు 2, 16వ పాయింట్లు కేటాయించగా, ఎస్సీ గ్రూప్-3 పరిధిలోని మాల, మాల అనుబంధ కులాలకు మాత్రం 22వ పాయింట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ విధానం వల్ల మాల విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశాలు, ఉద్యోగ నియామకాలు, పదోన్నతులతో పాటు భవిష్యత్తులో స్థానిక సంస్థలైన వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి రాజకీయ ప్రాతినిధ్య అవకాశాల్లోనూ నష్టపోయే ప్రమాదం ఉందని



1 - OC	26 - OC	51 - OC	76 - OC
2 - BC-D	27 - BC-B	52 - BC-B	77 - BC-B/EWS
3 - VH	28 - OC	53 - VH	78 - OC
4 - BC-A	29 - BC-A	54 - BC-A	79 - BC-A
5 - OC	30 - OC	55 - OC	80 - OC
6 - BC-A	31 - OC/EWS	56 - OC/EWS	81 - BC-A
7 - Sports/PH	32 - VH	57 - OC	82 - EWS
8 - VH	33 - VH	58 - VH	83 - VH
9 - OC	34 - OC	59 - OC	84 - OC
10 - BC-B	35 - BC-D	60 - BC-D	85 - BC-B
11 - OC	36 - OC	61 - EWS	86 - OC
12 - EWS	37 - VH/OC/PH Hard	62 - VH/OC/PH Hard	87 - VH/OC
13 - OC	38 - OC	63 - OC	88 - OC
14 - OC	39 - OC	64 - OC	89 - OC
15 - BC-D	40 - VH/OC	65 - BC-D	90 - BC-A
16 - OC	41 - OC	66 - OC	91 - OC
17 - VH	42 - PH/VH	67 - VH	92 - VH
18 - BC-B	43 - BC-B	68 - BC-B	93 - BC-B
19 - BC-A	44 - BC-B	69 - BC-D	94 - BC-D
20 - BC-A	45 - BC-A	70 - BC-A	95 - BC-A
21 - EWS	46 - OC	71 - OC	96 - EWS
22 - VH/PH Hard	47 - BC-A	72 - BC-A	97 - BC-A
23 - OC	48 - OC/EWS	73 - EWS	98 - OC/EWS
24 - BC-B	49 - BC-B	74 - BC-B	99 - BC-B
25 - OC	50 - EWS	75 - OC	100 - OC

ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇతర వర్గాల హక్కులను వ్యతిరేకించడం కాదని, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.

మాలలకు న్యాయం చేయాలని శాసనమండలిలో ప్రస్తావించినా పట్టించుకోలేదు

ఇటీవల జరిగిన వర్షాకాల శాసనసభ సమావేశాల్లో శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం మాల, మాల అనుబంధ కులాలకు 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం వల్ల విద్యా, ఉద్యోగ, పదోన్నతుల అవకాశాల్లో తీవ్ర నష్టం జరుగుతోందని సభలో ప్రస్తావించిన విషయాన్ని చంద్రమౌళి గుర్తుచేశారు. మాలలకు మెరుగైన రోస్టర్ పాయింట్లు కేటాయించాలని కోరినా ప్రభుత్వం ఆ అంశాన్ని తగిన విధంగా పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ జీవోలు జారీ చేయడం బాధాకరమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు న్యాయం చేసే దిశగా



తక్షణ చర్యలు తీసుకోవాలని, అత్యవసర కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి 20 రోస్టర్ పాయింట్ల పరిధిలో మాల, మాల అనుబంధ కులాలకు రెండు పాయింట్లు కేటాయించేలా రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.

సవరించకపోతే ఎన్నికల్లో తగిన గుణపాఠం

రోస్టర్ పాయింట్లను వెంటనే సవరించి మాల సమాజానికి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మాలలు ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తారని హెచ్చరించారు. రాబోయే శాసనమండలి (ఎమ్మెల్సీ), ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మాల ఉద్యోగులు, నిరుద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, ప్రజలంతా ఐక్యంగా నిలిచి ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.మాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, రోస్టర్ విధానంపై అవగాహన పెంచుకుని తమ హక్కుల సాధన కోసం ప్రజా స్వామ్యబద్ధంగా పోరాడాలని బోయిని చంద్రమౌళి పిలుపునిచ్చారు.

బకాయిలు చెల్లించి ఈఎస్ఐ డిస్పెన్సరీ ని అందుబాటులోకి తేవాలి

- ఎ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము

మిర్యాలగూడ, నవంబర్ 05,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ పట్టణం లోని ఈఎస్ఐ హాస్పిటల్ గత కొన్ని రోజులుగా మూతపడత ఉందని, పెండింగ్ బకాయిలు చెల్లించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలంటూ గురువారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగి రాము ఆధ్వర్యంలో డిస్పెన్సరీ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ బిల్డింగ్ లో డిస్పెన్సరీ కేంద్రం కు సంబంధించి అద్దె బకాయిలు 17 లక్షల రూపాయల వరకు ఉండడం తో బిల్డింగ్ యజమాని ఈఎస్ఐ డిస్పెన్సరీ కేంద్రంకు తాళాలు వేయడం జరిగింద న్నారు. ఇదే విషయాన్ని అధికారులు తెలుసుకొని మంతనాలు జరిపి నెల రోజుల గడువులో బకాయలు పూర్తిగా చెల్లిస్తాము ఉన్నత అధికారులతో మాట్లాడి అని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికే నెల రోజులు పూర్తి అయినప్పటికీ ఆ బకాయిల విషయంలో ఎటువంటి కదలిక రాకపోవడం వలన మళ్లీ బిల్డింగ్ యజమాని బిల్డింగ్ కి తాళం వేయడం జరిగిందని తద్వారా సుమారుగా నిత్యం రెండు నుంచి మూడు వందల మంది కార్మికులు,కర్షకులు, ఉద్యోగస్తులు వారి యొక్క అనారోగ్య సమస్యల పై డిస్పెన్సరీ కేంద్రం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి బకాయాలను పూర్తిస్థాయిలో చెల్లించాలని,ఈఎస్ఐ డిస్పెన్సిరి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని. మళ్లీ ఈ సమస్య తలెత్తకుండా రెస్పెన్సరీకి ప్రభుత్వం పక్కా భవనం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూసీసీ జిల్లా కన్వీనర్ ఎండీ. జలీల్ బాబా, యం.రామకృష్ణ, ఎండీ . నసీర్ బాబా, పరమేశ్వరి,ఎల్లమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

- ఎంఈఓ పానుగోతు ఛత్రునాయక్

గరిడేపల్లి,నవంబర్ 05(ప్రజా జ్యోతి):



విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగు పరిచేందుకు తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు సమన్వ యంతో పనిచేయాలని మండల విద్యాధికారి, జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పానుగోతు ఛత్రునాయక్ సూచించారు. గురు వారం గరిడే పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఆయన అధ్య క్షతన తల్లి దండ్రులు--ఉపా ధ్యాయుల ఆత్మీ య సమావేశం (పిటిఎం) నిర్వ హించారు.ఈ సందర్భంగా విద్యా ర్థుల ఎస్ఏ-1 పరీక్షల మార్కులు విద్యా ప్రగతిని ప్రోగ్రెస్ కార్డుల ద్వారా తల్లిదండ్రులకు వివరిం చారు.పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు,పరీక్షల సన్నద్ధత, మెరుగైన ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలను వివ రించారు.విద్యార్థుల అభ్యు న్నతికి సంబంధించి తల్లిదండ్రు లు పలు సూచనలు,అభిప్రా యాలను వెల్లడించారు.ప్రతి సమావేశానికి క్రమం తప్పకుండా హాజరవుతూ పాఠశాల అభివృ ద్ధికి సహకరిస్తున్న పదో తరగతి విద్యార్థి జి.చైతన్ తండ్రి జి.వెంక టేశ్వర్లును ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపా ధ్యాయులు జె.సాయిలు,ఉపా ధ్యాయులు,తల్లిదండ్రులు, సీఆర్పీలు రామకృష్ణ,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా వరకు డ్రైనేజిలో డీసిల్టింగ్ పనులు వెంటనే చేపట్టాలి

- కౌన్సిలర్ జాలిగం విగ్నేష్

భువనగిరి,నవంబర్ 5 (ప్రజాజ్యోతి)



భువనగిరి పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా వరకు గల ప్రధాన డ్రైనేజిలో పేరుకుపోయిన మట్టి, చెత్తను వెంటనే తొలగించాలని 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ మున్సిపల్ కమిషనర్ ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ డ్రైన్ 9,22, 23,24,25, 26,మొత్తం 6 వార్డుల పరిధిలోకి వస్తుందని, ఎన్నో సంవత్సరాల నుండి ఈ డ్రైన్లలో డీసిల్టింగ్ పనులు జరగలేదని తెలిపారు. డ్రైన్లలో విపరీతంగా మట్టి,చెత్త పేరుకు పోవడం వలన మురుగు నీరు సరిగ్గా ప్రవహించడం లేదని, చుట్టు పక్కల ప్రాంతమంతా దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల బెడద ఎక్కువై, అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మ్యాన్ పవర్ తో వెంటనే డీసిల్టింగ్ పనులు చేపట్టి, పేరుకుపోయిన మట్టిని పూర్తిగా తొలగించాలని ఆయన కోరారు.ప్రజల ఆరోగ్యం కోసం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ గారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

రంగనాయకమ్మకు ధైద రవీందర్ నివాళులు

నల్లగొండ నవంబర్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

శాలిగౌరారం: భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నాయనమ్మ చామల రంగనాయకమ్మ మృతి చెందడంతో గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఆమె పార్థివదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, బీరోలు శేఖర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, భూపతి నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





గ్రామపంచాయతీని సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ స్పెషల్ మానిటర్,సభ్యులు

భువనగిరి,రూరల్ నవంబర్ 5(ప్రజాజ్యోతి)



భువనగిరి మండలములోని బండసోమారము,మరియు రామచంద్ర పురం గ్రామాలలో (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ స్పెషల్ మానిటర్ అనిమేష్ భట్టాచార్య సందర్శించారు. గ్రామ పంచాయతీ నందు త్రాగునీరు కి సంబంధించి 7 రిజిస్టర్లు తనిఖీ చేసినారు, మిషన్ భగీరథ నీరు ఈ విధంగా వస్తుంది, మిషన్ భగీరథ వినియోగంపై సర్పంచి వివరించారు. ఓ హెచ్,ఎస్ ఆర్ ట్యాంకులలో క్లోరినేషన్ ప్రతి రోజు క్లోరో స్కోప్ టెస్ట్ చేసే ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శి, ఏఈ ఆర్ డబ్ల్యూ ఎస్ వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాల ను సందర్శించి, మిషన్ భగీరథ,నీటి వినియోగం పై వివరాలను అడిగి,సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ కర్ణాకర్ , డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ డి ఈ ఓ బిక్షపతి ఆర్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఈఈ, ప్రశాంత్ ఎంపి ఓ దినకర్,ఎం,ఈ,ఓ,రంగ రాజన్ బండ సోమారం సర్పంచ్ కటిక జంగయ్య రామచంద్రపురం సర్పంచ్ కొలను రవికల,పంచాయతీ కార్యదర్శులు.తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రతి నాయకుడు బాధ్యతగా చేపట్టాలి: రవీంద్ర కుమార్

- అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి.

దేవరకొండ, నవంబర్ 05,(ప్రజా జ్యోతి) :



రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లోని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఒక్క అర్హులైన పట్టభద్రుడు కూడా ఓటు హక్కు నమోదు చేసుకోకుండా మిగిలిపోకూడదని, ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

‘ఖేతీ బచావో అభియాన్’తో రైతులకు అవగాహన..

- ఏవో గిరి ప్రసాద్

నల్లగొండ నవంబర్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

‘ఖేతీ బచావో అభియాన్’ కార్యక్రమంలో భాగంగా గురువారం కట్టంగూర్ మండలం పిట్టంపల్లి గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో





అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వర్షపాతం తగ్గి నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని సూచించారు.యాసంగిలో నీటి వినియోగం అధికంగా ఉండే వరి పంటకు ప్రత్యామ్నాయంగా శనగ, పెసర, మినుము, నువ్వులు, జొన్న, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి వనరులను కాపాడుకోవడంతో పాటు రైతులు పంట నష్టాల నుంచి కొంతమేర బయటపడవచ్చని వివరించారు.అలాగే భూసంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ త్రిశూల వైన్స్‌లో అధిక ధరల విక్రయం

- బాధితుడు భూక్య ప్రవీణ్ సంచలన ఆరోపణలు!

పెన్ పహాడ్ నవంబర్ 5(ప్రజా జ్యోతి) :

మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న మద్యం అక్రమ వసూళ్ల పర్వం ఇప్పుడు స్థానికంగా పెను కలకలం రేపుతోంది. ఎమ్మార్పీ ధరల కంటే అదనపు వసూళ్లకు పాల్పడుతూ సామాన్య ప్రజలను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని త్రిశూల వైన్స్ లో జరుగుతున్న ఈ బహిరంగ దోపిడీపై గురువారం దుబ్బ తండ గ్రామానికి చెందిన భూక్య ప్రవీణ్ అనే వ్యక్తి విలేకరుల ముందు చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో, స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.బాధితుడు భూక్య ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం... తన ఇంట్లో జరిగే ఒక శుభకార్యం (ఫంక్షన్) నిమిత్తం ఎక్కువ మొత్తంలో మద్యం కొనుగోలు చేయడానికి ఆయన త్రిశూల వైన్స్‌కు వెళ్లారు. అయితే, అక్కడ కౌంటర్ లో ఉన్న సిబ్బంది ప్రతి సీసాపై ఎమ్మార్పీ రేటు కంటే అదనంగా పది రూపాయలు చెల్లించాల్సిందేనని తెగేసి చెప్పినట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ఎందుకు ఇవ్వాలని నిలదీయగా... అదనపు డబ్బులు ఇస్తేనే సరుకు ఇస్తామని, లేదంటే ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ సిబ్బంది దురుసుగా సమాధానం ఇచ్చినట్లు ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒకరిద్దరి సమస్య కాదని, ప్రతిరోజూ వందలాది మంది వినియోగదారులపై జరుగుతున్న నిలువు దోపిడీ అని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా భూక్య ప్రవీణ్ అధికారులకు ఒక కీలక విజ్ఞప్తి చేశారు. మద్యం దుకాణంలో జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లకు సంబంధించి అక్కడ ఉన్న సీసీ కెమెరా రికార్డుల ఆధారంగా పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన కోరారు. సీసీటీవీ ఫుటేజ్ ని నిష్పక్షపాతంగా పరిశీలిస్తే వినియోగదారులను నిర్వాహకులు ఎలా ఇబ్బంది పెడుతున్నారు,



ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు ఎలా విక్రయిస్తున్నారనే నిజాలు పూర్తిగా బయటపడతాయని, తద్వారా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.వినియోగదారుల నుంచి ముక్కుపిండి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పలు దినపత్రికల్లో ఈ అక్రమాలపై వరుస కథనాలు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. ఉదాసీనత వల్లే మద్యం వ్యాపారులు ఇంతలా రెచ్చిపోతున్నారనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.కలెక్టర్ గారు స్పందించి అడ్డుకట్ట వేయాలి!మండల కేంద్రంలో సాగుతున్న ఈ మద్యం అక్రమ వసూళ్ల దందాపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని సామాజికవేత్తలు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక అధికారులు మత్తులో జోగుతున్నారనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో... కనీసం జిల్లా కలెక్టర్ గారైనా ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, త్రిశూల వైన్స్ పై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీల్లో ఓక్‌ట్రీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ నవంబర్ 5:(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్గొండ ఓక్‌ట్రీ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి యోగా పోటీల్లో సత్తా చాటారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో నవంబర్ 1న ఇండియన్ హఠ యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని మూడు పతకాలు సాధించారు.8వ తరగతి విద్యార్థిని ఎం. హైందవి బంగారు పతకం, 5వ తరగతి విద్యార్థి టి.హెచ్. చతుర్వ కుషాల్ వెండి పతకం, 6వ తరగతి విద్యార్థి ఎం. వేదాంత్ కాంస్య పతకం సాధించారు.విజేతలను పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, డైరెక్టర్లు గడ్డం మంగారెడ్డి, యదుల్ల సునీల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని యాజమాన్యం పేర్కొంది.



చెరువుగట్టు దేవస్థానంలో దాత సహకారంతో బోరు బావి, మోటారు ఏర్పాటు

నార్కట్ పల్లి, నవంబర్5(ప్రజా జ్యోతి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన దేవుని బావి వద్ద హైదరాబాద్ వాస్తవ్యులు ప్రముఖ దాత ఎస్. కృష్ణారెడ్డి భక్తుల సౌకర్యార్థం తమ సొంత ఖర్చులతో నూతనంగా బోరు వేయించి, మోటారును బిగించి దేవస్థానానికి విరాళంగా సమర్పించారు.స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల తాగునీటి అవసరాలు మరియు దేవాలయ నిత్య కైంకర్యాల నిమిత్తం నీటి ఎద్దడి రాకుండా దాత శ్రీ ఎస్. కృష్ణారెడ్డి ఈ ఉదార సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. దేవుని బావి ఆవరణలో వేయించిన బోరు బావికి నాణ్యమైన మోటారును అమర్చి దేవస్థానానికి అప్పగించారు.ఈ సందర్భంగా దాత శ్రీ ఎస్. కృష్ణారెడ్డి గారి సేవలను దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ వారాల రమేష్ నిర్వహణాధికారి (ఈవో) ఎస్. మోహన్ బాబు ప్రత్యేకంగా అభినందిస్తూ దేవస్థానం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు దాత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



భువనగిరిలో నూతన బాబా చికెన్ ప్రారంభోత్సవం లో - పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు

భువనగిరి,నవంబర్ 5(ప్రజాజ్యోతి)

?భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన,బాబా చికెన్ మార్కెట్'ప్రారంభోత్సవం లో పాల్గొని ప్రోప్రైటర్ గౌస్ కి శుభాకాంక్షలు తెలిపినమైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భువనగిరి పట్టణంలో బాబా చికెన్ మార్కెట్ ప్రారంభించడం ఎంతో శుభపరిణామమని తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా కాకుండా ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించాలని కోరారు. అదే విధంగా,యువత వ్యాపార రంగాలపై ఆసక్తి కనబరచి ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు.అలాగే చికెన్ ఆరోగ్యానికి ఎంతో పోషకవిలువలు కలిగిన ఆహారమని,పట్టణ ప్రజలు ఈ బాబా చికెన్



మార్కెట్ సేవలను వినియోగిం చుకుంటూ రుచికరమైన చికెన్ను పొందవచ్చని కోరారు.?బాబా చికెన్ మార్కెట్ యజమానులు ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేకంగా 35% డిస్కౌంట్ ఆఫర్ ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు.



?ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు అబ్దుల్ మన్నాన్,మహమ్మద్ గౌస్ మహమ్మద్ షానూర్ జర్నలిస్ట్ సుజావద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మహాసభల విజయానికి బైక్ ర్యాలీ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):

ఈనెల 15న నల్లగొండలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం భూదాన్ పోచంపల్లిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా గూడూరు అంజిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాద్ విష్ణు, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి, రైతు సంఘం నాయకులు సోముల కృష్ణారెడ్డి, నెలకంటి జంగయ్య, పత్తి భిక్షపతి, వారాల మల్లారెడ్డి, పొన్నముని కృష్ణ, ముధం సత్తయ్య, భిక్షపతి, నరసింహ, జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉచిత బ్లడ్ గ్రూమింగు పరీక్షల శిబిరం

ఆలేరు నవంబర్ 5(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడ గ్రామంలో మహిళా సంఘాల ప్రోగ్రాంలో భాగంగా సభ్యులకు ఉచిత బ్లడ్ గ్రూప్ ఇంగు పరీక్షల శిబిరం డాక్టర్ హరీష్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి హాజరై సుమారు 50 మంది మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సత్య, ఏఎన్ఎం లక్ష్మి, వి బి కే శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.



గుడిసెలు లేని హాలియా మున్సిపాలిటీ నిర్మాణమే లక్ష్యం!

- అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందజేత

- నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రత్యేక చొరవ

- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):

హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డుల్లో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు చేసిన ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.హాలియా మున్సిపాలిటీ పరిధిలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిపోలు కరుణాసాగర్,మజహార్ మొహినుద్దీన్,పిల్లి ఆంజనేయులు,కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్,సురభి నరేందర్,గోపిశెట్టి సైదులు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 7న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలి- బొలుగుల

వలిగొండ నవంబర్ 05 (ప్రజాజ్యోతి న్యూస్)



తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఈనెల 7వ తేదీన వలిగొండ మండలం కేంద్రం నుండి వెళుతున్న సందర్భంగా మండలంలోని బీసీలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు బొలుగుల నరసింహ కోరారు. గురువారం మండల కేంద్రంలో పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా పోరాడి రాజ్యాధికార దిశగా సాగాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీలను అణగదొక్కుతూ కొద్దిమంది ఉన్నత వర్గం వారు రాజ్యాలనేలుతూ బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తూ అవమాన పరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బిసి రాజ్యాధికారం కోసం ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గొలుసుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ రమేష్, వలిగొండ టిప్పర్ అసోసియేషన్ నాయకులు గండికోట శ్రీశైలం, పల్లపు శ్రీశైలం, గండికోట రాజశేఖర్, గండికోట రాజు, ఓర్సు కనకసారయ్య, దుంప శ్రీను, ఓర్సు చందు, దండ్ల వెంకటేశం, దుంప రమేష్, పీట్ల ఐలేష్, దుంప సారయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ భూక్యా సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరికలు

కోదాడ టౌన్,నవంబర్ 05(ప్రజా జ్యోతి)

టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ భూక్యా సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ ఉపాధ్యక్షుడు తాళ్ళూరి గోవిందరావుతో పాటు పలువురు నాయకులు గురువారం హైదరాబాద్ లో టిఆర్ఎస్ కార్యాలయంలో,పార్టీ అధ్యక్షురాలు కవిత సమక్షంలో టీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న వారికి కవిత పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. పార్టీలో చేరినవారిలో నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, రామారావు, రాధిక, నందు, కార్తీక్, చిమిర్యాలకు చెందిన పలుకుటుంబాలు ఉన్నారు.





మంత్రుల పర్యటన ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

మిర్యాలగూడ, నవంబర్ 05,(ప్రజాజ్యోతి):





ఈనెల 6 న మిర్యాలగూడ లోని తుంగపహాడ్ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభం, అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కు రాష్ట్ర మంత్రులు రానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి , ఎస్ సి అభివృద్ధి శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లు ఈ అభివృద్ధికార్యక్రమాలలో పాల్గొననున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రుల రాక ఏర్పాట్ల విషయమై గురువారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత జిల్లా , డివిజన్ అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు .తుంగ పహాడ్ వద్ద ప్రారంభించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అడవిదేవులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం,శాండ్ బజార్లకు శంకుస్థాపన ఏర్పాట్లనుసమీక్షించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సమావేశ ఏర్పాట్లు,బ్యారికేడింగ్,లైటింగ్ ఏర్పాటు చేయాలని,శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాల ఏర్పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సంపులోకి కనెక్షన్ ఇచ్చి నీటితో నింపాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు.ఎక్కడ నీరు లీకేజీ కాకుండా చూడాలని, స్టేజి, డయాస్, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాట్లు ముందే చేయాలని,లబ్ధిదారులకు కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి సమాచారం అందించేలా వార్డు అధికారులు, జిపిఓలకు బాధ్యత అప్పగించా లన్నారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, జనరేటర్, ఎల్ఈడి వంటివి ఏర్పాటు చేయాలని,మంత్రివర్యుల రాక సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పగడ్బందీగా క్రమాన్ని నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గృహ నిర్మాణ పి డి లోకిలాల్, మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీజ , గృహ నిర్మాణ, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నేతల ఆర్థిక సహాయం

చిట్యాల నవంబర్ 5 ప్రజా జ్యోతి

చిట్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి పార్టీ నేతల నుంచి సమీకరించిన రూ.31 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ప్రస్తుత కౌన్సిలర్లు ఎస్కే షబానా అజీముద్దీన్, నిమ్మనగోటి శ్రీనివాస్తో పాటు జిట్ట బొందయ్య, బొబ్బల శివశంకర్ రెడ్డి, ఆగు అశోక్, యాదయ్య, సైదులు పాల్గొన్నారు.



'డబుల్' లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ

- సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట బి ఆర్ ఎస్ ఆందోళన

- విచారణ చేయాలంటూ కలెక్టర్, ఆర్డివో లకు వినతి

మిర్యాలగూడ, నవంబర్ 05,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం వద్ద పంపిణీకి సిద్ధమైన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి అంటూ గురువారం బిఆర్ఎస్ పట్టణ కమిటీ, యువనాయకుడు నలమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీకి 565 డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారని, వాటిలో భూ నిర్వాసితులకు 40 కేటాయించగా,మిగిలిన లబ్ధిదారులు ఎంపిక కోసం ఆయా వార్డులలో సభలు నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు.కాగా ప్రస్తుత పాలకులు ఎలాంటి సభలు నిర్వహించకుండా, దరఖాస్తులు స్వీకరించకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆరోపించారు. ఒక వార్డుల వారిని మరో వార్డులో చూపించడమే కాకుండా మున్సిపాలిటీకి సంబంధంలేని రూరల్ విలేజ్ లకు సంబంధించిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. గతంలో ఇల్లు భూములు కోల్పోయిన గుమస్తాల కాలనీ,గుబిలీ కాలనీ నివాసులు ఏడుగురిని కూడా లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు.194 ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా తిరిగి చేపట్టాలని,



అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి పూర్తి విచారణ జరిపి ఎంపిక చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రాజకీయ పార్టీలు కులమతాలకతీతంగా పారదర్శకంగా ఎంపిక జరిగేలా చూడాలని,నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ రమణారెడ్డికి అందజేశారు.

కలెక్టర్ కు పిర్యాదు :

ఇదే అంశంపై బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ల తో కలిసి నల్లగొండ



కలెక్టరేట్ కు చేరుకున్న యువ నాయకుడు సిద్ధార్థ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, గుడిసె జానకమ్మ, పద్మశెట్టి లక్ష్మీ కోటేశ్వరరావు, గడ్డం దీపిక, లావూరి అరుణ సుధాకర్ , ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రమళ్ళ దినేష్,పిన్నబోయిన శ్రీనివాస్, భూక్య రాంబాబు, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

వలిగొండ నవంబర్ 05(ప్రజాజ్యోతి న్యూస్)



ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం వలిగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ధాన్యం కొనకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల్లో ధాన్యం పోసిన రైతులు వర్షాలకు పంట తడిసిపోతుందనే ఆందోళనలో ఉన్నారని తెలిపారు. సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు కొండేటి కిష్టయ్య, కల్యాడ్రి, ముత్యాలు కొడే సురేష్ దుబ్బ లింగం మండల నాయకులు, నరసింహ, బుచ్చిరెడ్డి మంగ బాలయ్య, సత్తయ్య,మల్లేశం,స్వామి, సాయి రెడ్డి, లక్ష్మయ్య,యాదగిరి బాల శంకర్, నాగరాజు ,భీమరాజు, శంకరాచారి, మైసోల్లా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా రమాదేవి ఫౌండేషన్

- పది మందికి రూ.1.04 లక్షల ఆర్థిక సాయం

- అనాథలు, వృద్ధుల కోసం ఆశ్రమం ఏర్పాటు చేస్తాం: రమేష్ యాదవ్

చౌటుప్పల్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):



రమాదేవి ఫౌండేషన్ చైర్మన్ దేవరబోయిన రమేష్ యాదవ్ సతీమణి రమాదేవి మూడో వర్ధంతి వేడుకలను గురువారం మల్కాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్‌తో కలిసి పది మంది పేదలకు రూ.1.04 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలు, వృద్ధుల కోసం ఆశ్రమం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు. పేదలకు రమేష్ యాదవ్ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ నిరంజన్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక గ్రామానికి చెందిన దీపికకు రూ.10 వేలు, పగిల ఉపేందర్‌కు రూ.10 వేలు, సాగర్ల మల్లేశ్‌కు రూ.10 వేలు, రుద్రాల జెయ్యమ్మకు రూ.10 వేలు, కంచర్ల రమణమ్మకు రూ.10 వేలు, పల్లె నర్సింహకు రూ.10 వేలు, జింక ముత్యాలుకు రూ.4 వేలు, హైదరాబాద్‌కు చెందిన కమలరాణికి రూ.20 వేలు, నీల కిష్టయ్యకు రూ.10 వేలు, రంగయ్యకు రూ.10 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పల్లె లింగస్వామి, గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

చిన్నకాపర్తి సర్పంచ్‌కు ప్రశంసలు

చిట్యాల నవంబర్ 5 ప్రజా జ్యోతి

చిట్యాల మండలం చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఇటీవల గుజరాత్‌లో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్-2026 వేడుకల్లో జరిగింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొని తిరిగి వచ్చిన ఆయనను కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు. ప్రశంసా పత్రాన్ని అందించి సత్కరించారు.



ఖో ఖో పోటీలకు ముస్తాబైన కొలనుపాక క్రీడ ప్రాంగణం

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో 70వ పాఠశాల క్రీడా సమైక్య అండర్ 17 బాల బాలికల కోకో జిల్లా స్థాయి పోటీలకు కొలనుపాక క్రీడా ప్రాంగణం సుందరంగా ముస్తాబయిది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి దశరథ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల నుంచి సుమారు 450 మంది బాలబాలికల క్రీడాకారులు పాల్గొననున్నారు. క్రీడాకారులకు అవసరమైన మైదానాల ఏర్పాటు క్రీడా వసతులు ఇతర మౌలిక సదుపాయాలు నిర్వాహకులు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఘనసంతల మధుసూదన్, వినోద్ మాదాసు, జోసఫ్ మల్లేశం బాలాజీ చంద్రశేఖర్ కోటేశ్వరరావు మధు రవీందర్ సంపత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్‌కు తగ్గించాలి

- 'సంకల్ప్' అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి





భువనగిరి నవంబర్ 05(ప్రజా జ్యోతి న్యూస్):

నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్‌కు తగ్గించడమే లక్ష్యంగా 'సంకల్ప్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం భువనగిరి కలెక్టరేట్‌లో వైద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన 'సంకల్ప్' అనుభవాలను జిల్లాలోనూ అమలు చేయాలని సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్ సహకారంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించడం, సురక్షిత ప్రసవాలు, ప్రసవానంతర సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పుట్టిన వెంటనే శిశువులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తూ, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ తణికైనాథన్ కార్యక్రమ అమలు, శిశు మరణాల నివారణ చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా నవజాత శిశు సంరక్షణ, ఆరోగ్య పరీక్షల పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ సూర్యశ్రీ రావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జె. స్వప్న రాథోడ్, డాక్టర్ కవిత, డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

- రైతులకు సర్పంచ్ యాదిరెడ్డి సూచన..
గోలనకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ యాదిరెడ్డి సూచించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గోలనకొండ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ సీఈఓ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదిరెడ్డి మాట్లాడుతూ.. కొంతమంది దళారులు ధాన్యం కొనుగోలు సమయంలో క్వింటాలుకు కిలోల చొప్పున కోత విధిస్తూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని నమ్మి రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం పీఏసీఎస్, ఐకేపీ తదితర సంస్థల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి, ఏఈఓ అంజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ చందపల్లి ముత్తయ్య, వార్డు సభ్యులు ఇందూరి అంజిరెడ్డి, బాకీ రాములు, తండా యాదగిరి, కట్కూరి ఎల్లయ్య, బోనగిరి అయోధ్య, మధ్యబోయిన ఉప్పలయ్య, బందారపు మధు, నిర్వాహకులు శివకుమార్, రాజశేఖర్, శ్రీకాంత్, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే వేముల

చిట్యాల నవంబర్ 5 ప్రజా జ్యోతి

రైతుల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రైతులకు అండగా నిలుస్తూ వారి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్ కుమార్, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,పిఎసిఎస్ మాజీ చైర్మన్ పిషాటి భీష్మారెడ్డి, పిట్టంపల్లి సర్పంచ్ అందె అండాలు రాములు,అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డి, పెద్దకాపర్తి ఉప



సర్పంచ్ ఓర్సు సైదులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు కందిమల్ల శివ పాల్ రెడ్డి,అంతటి నరసింహ గౌడ్,నాయకులు నర్రా మోహన్ రెడ్డి,కొంపెల్లి వెంకటరెడ్డి, అంతటి సత్తయ్య గౌడ్, రాచమల్ల జానయ్య,సురకంటి సత్తిరెడ్డి, నీలకంఠం లింగస్వామి, రంగాపురం భాస్కర్, చేకూరి గణేష్, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి,శారద, కృష్ణయ్య, పిఎసిఎస్ సీఈవో రాజిరెడ్డి, సేంటర్ ఇంచార్జ్ వీరేష్, వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై సీఎం సానుకూల స్పందన

పిఆర్సి తోపాటు పెండింగ్లో ఉన్న ఈ ఎల్ లు ఇచ్చేందుకు సుముఖం

- టీ ఎస్ జి ఆర్ ఈ ఏ రాష్ట్ర అధ్యక్షుడు పేరీ వెంకట్ రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 05,(ప్రజాజ్యోతి):

పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సత్వర సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని టీఎస్ జిఆర్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం మిర్యాలగూడలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన కోసం న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయిందని తక్షణమే సమస్యల సాధన కృషి చేస్తానని చెప్పడం సంతోషదాయ కమన్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రస్తుతం పనిచేస్తున్నఉద్యోగులకు సైతం పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశామని, ఇట్టిపీఆర్సీని సకాలంలో ఇవ్వలేకపో వడం వల్ల ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నెలకు రూ.10 నుండి రూ.15వేల రూపాయల వరకు నష్టపోతున్నామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చామన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పిఆర్సి ని ప్రకటిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చా మన్నారు. పదవి విరమణ తర్వాత వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ను తక్షణమే విడుదల చేయాలని కోరామని అందుకు సీఎం అంగీకరించారన్నారు. హెల్త్ కార్డు కలిగిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాలని కొన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులను అంగీకరించడం లేదని తక్షణమే ఆరోగ్య భద్రతపై తగిన భరోసా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు ఈ ఎల్ లు ప్రకటించారని, మరో నాలుగు ఈ ఎల్ లు పెండింగ్లో ఉన్నాయని వారికి దృష్టికి తీసుకురాగా త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. సుదీర్ఘమైన సేవలు అందించిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తామని ఎవరికి ఎలాంటి సమస్య రానివ్వకుండా అండగా ఉంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమావేశంలో టీఎస్ జిఆర్ఈఏ గౌరవ అధ్యక్షుడు జి దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ పాషా నల్గొండ జిల్లా



అధ్యక్షుడు జి వెంకట్ రెడ్డి కార్యదర్శి హుస్సేన్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ వెంకట్ రెడ్డి, తోపాటు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , కోశాధికారి రమేష్, సిహెచ్ గోపయ్య తదితరులు ఉన్నారు.

థార్ గ్యాంగ్ సంచారంపై పోలీసుల అప్రమత్తత

సాగర్, ఎన్సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల వద్ద అవగాహన సమావేశాలు

మఠంపల్లి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

థార్ గ్యాంగ్ సూర్యాపేట జిల్లాలో సంచరిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పై అధికారుల ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కాలనీ, ఎన్సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంతాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు, ఫ్యాక్టరీ యాజమాన్యం, సెక్యూరిటీ సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి వేళల్లో భద్రతను పెంచుకోవాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 112కు సమాచారం అందించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



- పొనుగోడు,గడ్డిపల్లి వద్ద ప్రమాదకరంగా మారిన రహదారులు
- తరచూ ప్రమాదాలు జరుగుతున్నా స్పందించని అధికారులు- ప్రాణనష్టం జరగకముందే మరమ్మతులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి

గుంతలమయంగా ప్రధాన రహదారులు.. ప్రయాణం ప్రాణసంకటం!





గరిడేపల్లి,నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

గరిడేపల్లి నుంచి జిల్లా కేంద్రం సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రమాద కరంగా పరిణమించింది.మండల పరిధిలోని పొనుగోడు గ్రామ శివారు వద్ద రహదారిపై ఏర్పడిన భారీ గుంతలతో నిత్యం ప్రమా దాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల గుంతలను తప్పించబో యి ఓ కారు అదుపు తప్పి రహ దారి పక్కనే ఉన్న పొలంలో బోల్తాపడింది.పలుమార్లు ప్రమా దాలు జరిగినప్పటికీ ప్రాణనష్టం సంభవించకపోవడం అదృష్టంగా భావిస్తున్నారు.మరోవైపు గడ్డి పల్లి గ్రామంలోని ప్రధాన రహదా రిపై పరిస్థితి మరింత దారుణం గా ఉంది.పొనుగోడు వద్ద ఉన్న గుంతల కంటే పెద్దవిగా గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నా యి.జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన మార్గంలోనే ఇలాంటి దుస్థితి నెలకొనడం అధికారుల నిర్లక్ష్యా నికి అద్దం పడుతోందని స్థానికు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహన దారు లు,ఇతర వాహనదారులు ప్రమా దాల బారిన పడే అవకాశం ఉంది.ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పొను గోడు,గడ్డిపల్లి ప్రధాన రహదారు లపై గుంతలను తక్షణమే పూడ్చి శాశ్వత మరమ్మతులు చేపట్టాల ని వాహనదారులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రాణ నష్టం సంభవించిన తర్వాత స్పందించడం కంటే ముందే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలును చేపట్టాలి

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

రైతుల సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల వ్యాప్తంగా పిఏసిఎస్ సొసైటీ, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిరూ. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆలేరు మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో సీనియర్ నాయకులు సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభం అయ్యి దాదాపు నెల రోజులు అయింది , కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయిన కూడా ధాన్యం కొనుగోలు ప్రారంభం కాక పోవడం వలన రైతులు మధ్య దళారులను ఆశ్రయించి ప్రైవేట్ గా అమ్ముకోవడం వలన రైతులు నష్ట పోతున్నారు అని వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కంటాలు ప్రారంభం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపడుతుందని, కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై, గిట్టుబాటు ధరకై, సబ్సిడీ విత్తనాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వం



అనుసరిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాల పైన చర్చించడానికి, దేశవ్యాప్త ఉద్యమాలు రూపొందించడం కోసం నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జాతీయ మహాసభలు జరుగు చున్నాయని ఈ సందర్భంగా నవంబర్ 15వ తేదీన లక్షల మందితో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో జాతీయ నాయకులతో పాటు వ్యవసాయ రంగ నిపుణులు కూడా పాల్గొం టున్నారని ఈ బహిరంగ సభలో రైతాంగం, వారికి మద్దతుగా వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు, నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, సంగీ రాజు, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్బీసీ పూర్తయితే కరువులోనూ సాగునీరు..

- శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుంచి రైతులకు నీరు.. - నల్గొండను సస్యశ్యామలం చేస్తాం..

- మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- రైతుల సంక్షేమమే మార్కెట్ కమిటీ పాలకవర్గం లక్ష్యం..

- మార్కెట్ కమిటీ చైర్మన్ బి. హేమలత వెంకటరెడ్డి







నల్గొండ నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పూర్తయితే ఎంతటి కరువు వచ్చినా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని తీసుకొని రైతులకు సాగునీరు అందించవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ పదవులు రైతులకు సేవ చేసే గొప్ప అవకాశమని, నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రూ.2,000 కోట్ల ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులను ప్రజా ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని, ప్రస్తుతం పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారంతో పాటు జిల్లా మొత్తాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు



35 వేల ఎకరాలకు సాగునీరు అందించామని, లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఏఎంఆర్పీ కాలువల లైనింగ్ పనులను రూ.450 కోట్లతో చేపట్టామని, ముషంపల్లి సబ్‌స్టేషన్, రోడ్డు మంజూరు చేయించామని తెలిపారు. కాలువలు, రిజర్వాయర్లు పూర్తయితే బోర్లు రీఛార్జ్ అవుతాయని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రస్తుతం పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, ఇది గర్వకారణమని అన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, జిల్లా, రాష్ట్ర ప్రజలకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం..

నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బి. హేమలత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా వి. శ్రీనివాస్ గౌడ్‌తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

50 కిలోల బియ్యం అందజేత





ఆలేరు నవంబర్ 5(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చందపల్లి గ్రామానికి చెందిన గంగరాజు సిద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేష్, ఉప సర్పంచ్ అంజిరెడ్డి పార్టీ నాయకులు ఆంజనేయులు మల్లేష్ కిష్టయ్య యాదగిరి దేవేందర్ నరసింహ కృష్ణ చారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా

తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్







ఆలేరు, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలు, పోలీస్ శాఖ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మోటకొండూరు ఎస్‌హెచ్‌ఓ బి. కుమారస్వామి, ఏఎస్ఐ ప్రకాశ్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రంగనాయకమ్మ పార్థివ దేహానికి నివాళులు

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ చామల రంగనాయకమ్మ 96 సంవత్సరాలు మృతిచెందగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి సూర్యపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ గురువారం వారి పార్థివ దేహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ రుణాల లక్ష్య సాధనలో సూర్యాపేట జిల్లా ముందంజ

ఆరు నెలల్లో రూ.8,209.78 కోట్ల రుణాల పంపిణీ

కరువు ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు కలెక్టర్ సూచన

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 05(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ రంగానికి మరింత చేయూతనిస్తూ రైతులకు రుణ సదుపాయాలు విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బ్యాంకర్లకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల నేపథ్యంలో కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ (డీసీసీ/డీఎల్ఆర్‌సీ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటనాగప్రసాద్ కన్వీనర్‌గా వ్యవహరించారు.

ఆరు నెలల్లో రూ.8,209 కోట్ల రుణాల పంపిణీ

జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా మొత్తం రూ.13,336.67 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, గడిచిన ఆరు నెలల్లో రూ.8,209.78 కోట్ల రుణాల పంపిణీతో పురోగతి సాధించినట్లు సమావేశంలో వెల్లడించారు.వ్యవసాయ స్వల్పకాలిక రుణాల కింద రూ.4,245.14 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను రూ.2,749.14 కోట్లు, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల కింద రూ.3,733.06 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,447.91 కోట్లు సాధించారు.మొత్తంగా వ్యవసాయ



రుణాల విభాగంలో రూ.7,978.20 కోట్ల లక్ష్యానికి గాను రూ.5,197.05 కోట్ల మేర రుణాల పంపిణీ జరిగింది. ప్రాధాన్యత రంగాలకు సంబంధించి రూ.10,832.53 కోట్ల లక్ష్యానికి గాను రూ.6,204.35 కోట్ల రుణాల పంపిణీ నమోదైంది.

కరువు ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్

అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక డీసీసీ సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఏర్పడిన తీవ్ర, మధ్యస్థ అనావృష్టి పరిస్థితులు నెలకొన్న మండలాల వివరాలను సమావేశంలో



చర్చించారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను నిబంధనల ప్రకారం రీషెడ్యూల్ చేయాలని బ్యాంకర్లకు సూచించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ సన్యాసయ్య, జనరల్ మేనేజర్ భారతి, బీసీ సంక్షేమ అధికారి విశాల్ ధార, ఎస్సీ సంక్షేమ అధికారి లత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్ రావు, నాబార్డ్ డీడీఎం రవీంద్ర నాయక్, ఆర్బీఐ ఏడీఎం చిరంజీవి,వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయకర్తలు, శాఖల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం..

- రూ.25 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధి..

- నల్గొండ జిల్లాలో రూ.2 వేల కోట్లతో డబుల్ రోడ్లు.. - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







నల్గొండ నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.కార్పొరేషన్ పరిధిలోని కథాల్‌గూడ వద్ద రూ.10 కోట్ల వ్యయంతో కథాల్‌గూడ నుంచి రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం వరకు మూడు కిలోమీటర్ల మేర చేపట్టనున్న రోడ్డు విస్తరణ, పటిష్టీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రూ.25 వేల కోట్లతో హైమ్స్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, గ్రామాల నుంచి మండల కేంద్రాలకు డబుల్ రోడ్లు నిర్మిస్తున్నామని, సుమారు 9 వేల కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో రూ.2 వేల కోట్లతో డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ నుంచి ధర్వేశిపురం వరకు రూ.50 కోట్లతో ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టామని, ధర్వేశిపురం నుంచి కనగల్ వరకు



హైమ్స్ రోడ్డు నిర్మిస్తున్నట్లు వివరించారు. కథాల్‌గూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.నల్గొండ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్ర నిధులతో ఆర్టీసీ డిపోను పూర్తిగా ఆధునికీకరించినట్లు వెల్లడించారు.కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఇంటికి నల్లా ఏర్పాటు చేసి, 24 గంటల పాటు తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ పనులన్నింటినీ రానున్న ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని తెలిపారు.నల్గొండ పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు గృహాలు నిర్మించి అందించేందుకు హౌసింగ్ బోర్డు పక్కన స్థలం కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. జీ ప్లస్ త్రీ నమూనాలో 500 గృహాలను నిర్మించి నిరుపేదలకు అందిస్తామని తెలిపారు. అంతకుముందు భవిత కేంద్రం ఆవరణలో రూ.17.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సమీకృత మండల కాంప్లెక్స్ భవన సముదాయ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ గణేష్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

ముందస్తు అనుమతి లేకుండా సభలు,ర్యాలీలు,ధర్నాలకు అనుమతి లేదు

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవుజిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 05ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజా ప్రశాంతతకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు.ఈ నెల 30వ తేదీ వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో డీఎస్పీ లేదా ఆపై స్థాయి పోలీస్ అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు,ఊరేగింపులు,ధర్నాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు.ప్రజలు గుమిగూడే కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు సైతం అనుమతి లేకుండా చేపట్టకూడదని సూచించారు.నిషేధిత ఆయుధాలు,కత్తులు, కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర ప్రమాదకర వస్తువులను ఎవరూ కలిగి ఉండరాదని హెచ్చరించారు.ప్రజా జీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించేది లేదన్నారు.అధిక శబ్దం వచ్చే లౌడ్‌స్పీకర్లు,డీజేలు,ప్రచార రథాలు,మైకులు తదితర శబ్ద కాలుష్య పరికరాల వినియోగానికి కూడా ముందస్తు అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు.జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలు నిర్వహించాలన్నా ముందుగా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని సూచించారు.పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన



వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగార్థులు కష్టపడి చదివి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి..

- నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం..

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







నల్గొండ, నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగార్థులు కష్టపడి చదివి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ తపన అని తెలిపారు.గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభ్యర్థులకు ప్రభుత్వం తరఫున అన్ని అవకాశాలు కల్పిస్తామని, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణ అనంతరం ఉద్యోగం రాకపోయినా నిరుత్సాహపడకుండా మరోసారి ప్రయత్నించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకొని కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చని అన్నారు. తాను కూడా ఎమ్మెల్యే, మంత్రి కావాలనే పట్టుదలతో విద్యార్థి దశ నుంచే కృషి చేశానని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని తెలిపారు. నల్గొండకు మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం, అనేక విద్యాసంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందాలని, తమ కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. అభ్యర్థులు కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, డీఎస్పీ శివరామిరెడ్డి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అభ్యర్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

పట్టభద్రులు ఓటు నమోదు నమోదు చేసుకోవాలి నవంబర్ 6 చివరి తేదీ

- ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ మరియు

బి ఆర్ ఎస్ కు ఓటుతో సమాధానం చెప్పాలి

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

ఆలేరు యాదాద్రి భువనగిరి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పేరపు ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ 6 గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా జాబ్ నోటిఫికేషన్ లేదు రాజీవ్ యువ వికాస్ ఐదు లక్షలు లేదు ఫీజు రీఎంబర్స్మెంట్ పెండింగ్ బిల్లులు ఇవ్వనందున కాలేజీ లలో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు విద్యార్థులకు ఇబ్బందికరమైన విషయం ప్రవేట్ గురుకుల పాఠశాల ల కిరాయిలు చెల్లించడం లేదు సరైన భోజనము వసతులు లేవు విద్యార్థులకు ఈ స్కూటీలు ఇవ్వలేదు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు కుటుంబ రాజకీయాలుఅవినీతి ఆరోపణలునిరుద్యోగ సమస్యబలహీనమైన నాయకత్వంఅంతర్గత విభేదాలుఆర్థిక విధానాలపై విమర్శలు అభివృద్ధి పనుల్లో జాప్యంఎన్నికల హామీల అమలుపై ప్రశ్నల యువత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు యువత మేధావులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినందుకు ప్రత్యానం





బిజెపి వైపు చూస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, 5వ వార్డు కౌన్సిలర్ పాశికంటి సంపత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి చిలుగూరి శాంతి రెడ్డి , మండల కన్వీనర్ మంత్రి సాయి, బీజేపీ ఆలేరు ఎమ్మెల్సీ పట్టణ కన్వీనర్ వడ్డెమాన్ నరేందర్, జిల్లా సెక్రెటరీ కామిటికారి కృష్ణ, బడుగు జహంగీర్, కాంతుల శంకర్ ,ఎలగందుల సురేష్, మహేందర్, కొమ్ము ప్రవణ్ ,చింతకింది వినయ్, చింతకింది శ్రీధర్, గోపగాని అనిల్, ప్రదీప్ టిల్లు , తదితరులు పాల్గొన్నారు.

బాలెంలలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎన్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట రూరల్ నవంబర్ 05(ప్రజాజ్యోతి):

సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పత్తికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యంగా సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని సిద్ధం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని కోరారు.బాలెంల గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల పత్తి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎండీ ఫసియోదీన్ ముక్రం,మాజీ ఉపాధ్యక్షులు అనంతుల శ్యాంప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, సీసీఐ బయ్యర్ అమిత్, బాలెంల గ్రామ సర్పంచ్ గాలి నగేష్, ఉప సర్పంచ్ బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మామిడి మల్లయ్య, వార్డు సభ్యులు సరిపెల్లి మధు, నాయకులు పడిదల రాము, పల్స మధు, ఇంద్రకంటి పరమేష్, షేక్ రహీం, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, మిల్లు నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




యువతలో ఓటు హక్కుపై చైతన్యం పెంపొందించాలి

- ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా వ్యాసరచన,క్విజ్ పోటీలు

- మూడు దశల్లో పోటీల నిర్వహణకు ఎన్నికల సంఘం కార్యాచరణ

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి





సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 05(ప్రజా జ్యోతి):

ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత భాగస్వామ్యం కీలకమని,ఎన్నికల ప్రక్రియపై అవగాహనతో పాటు ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి విద్యార్థికి తెలియజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.యువతను చైతన్యవంతమైన, బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు.గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మూడు దశల్లో పోటీల నిర్వహణ

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల వ్యవస్థ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు సుదర్శన్ రెడ్డి వివరించారు. నవంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో, నవంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థపై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. యువతలో ఎన్నికల అక్షరాస్యత పెంపొందించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్ రాజు, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్డీఓలు వేణుమాధవ్ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి ..

- ఫారం-18 దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలి..

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిసుదర్శన్ రెడ్డి- నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ..

- పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనలో అప్రమత్తంగా ఉండాలి..

- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న - జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్

నల్గొండ నవంబర్ 05 (ప్రజా జ్యోతి):

వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు కోసం వచ్చిన ఫారం-18 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి వివరించారు.గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. నియోజకవర్గానికి ఇప్పటివరకు 6,09,357 ఫారం-18 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 2,26,380 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో 5.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత 24 గంటల్లోనే 61,850 దరఖాస్తులు అందాయని వివరించారు. డేటా, డూప్లికేట్ కరెక్షన్లను జాగ్రత్తగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్



రెడ్డి మాట్లాడుతూ ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ, పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలని, తిరస్కరించిన దరఖాస్తులకు స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాలని, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా చూడాలని, జాబితాను అన్ని నిర్దేశిత కార్యాలయాల నోటీసు బోర్డుల్లో



అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు చేసి, ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- యాసారపు ప్రసాద్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మొరిగాడిపృద్వి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణను డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మోరీగాడి పృథ్వి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు యాసారపు ప్రసాద్ పట్టణ కార్యదర్శి మోరీగాడి పృద్వీలు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తి తో నేటి యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కులం మతం ప్రాంతీయ తత్వాలను విడనాడి దేశం ఐక్యంగా అభివృద్ధి వైపు వెళ్లే విధంగా యువత కృషి చేయాలని వారు యువతకు పిలుపునిచ్చారు ప్రభుత్వాలు యువజన శక్తిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయని యువతను కేవలం ఓట్లకే వాడుకొని వదిలి పెట్టేస్తున్నారని యువత యొక్క సృజనాత్మక శక్తిని పెంపొందించి దేశం అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసినప్పుడే దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తమకు అధికారం ఇస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనంతటువంటి నిరుద్యోగత నేడు దేశంలో



పెరిగిపోయిందని దేశంలోని యువతకు పని కల్పించడంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో యువతకు మంచి విద్యను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యువతను కులాలు, మతాలు ప్రాంతాలు పేరిట విభజించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దేశంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కాసుల నరేష్, డివైఎఫ్ఐ



నాయకులు సాయి, వంగరి అరుణ్, మాదాని నవీన్, జశ్వంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం వద్ద భద్రత పటిష్టం చేయాలి..

రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి..

ఈవీఎం గోదామును తనిఖీ చేసిన.. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ నవంబర్ 5,(ప్రజా జ్యోతి):

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. గోదాం వద్ద సిబ్బంది అప్రమత్తంగా కాపలా ఉండాలని, కలెక్టరేట్ ప్రధాన గేటు నుంచి గోదాం వరకు గార్డు విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు.రాత్రి వేళల్లో అనధికార వ్యక్తులు కలెక్టరేట్‌లోకి



ప్రవేశించకుండా ప్రధాన ద్వారం, గేటును మూసి ఉంచాలని, గోదాం గేటుకు తాళం వేయాలని ఆదేశించారు. గోదాములోని సీసీ కెమెరాలను పరిశీలించిన కలెక్టర్.. అవి నిరంతరం పనిచేసేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గార్డు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐల వీరస్వామి, సంజీవరెడ్డి ల

వర్ధంతి సభ

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

నవంబర్ 7వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు, సిపిఐ ఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు, దుబ్బాక సంజీవరెడ్డి, ఐల వీరస్వామిల 28వ వర్ధంతి సభ,ఆలేర్ పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించనున్నట్లు , రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య అన్నారు.ఆలేర్ పట్టణంలో గురువారం రైల్వే గేటు వద్ద వర్ధంతి సభ విజయవంతం కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ వర్ధంతి సభకు సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న తో పాటు పలువురు సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్వోదయ రాష్ట్ర నాయకులు అంజిబాబు, శంకర్, మల్లేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



దూడల నట్టల నివారణ

ఆలేరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి యాకుబ్ మాట్లాడుతూ, దూడల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ మందులు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, వీటి వల్ల దూడలు ఆరోగ్యంగా ఎదిగి పశుసంపద వృద్ధి చెందుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన మొత్తం 55 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ వార్డ్ సభ్యులు మదర్ డైరీ చైర్మన్ ఐల కృష్ణ పశువైద్యాధికారి డా. యాకూబ్, నరసింహ, గోపాలమిత్రలు సుధాకర్ శ్రీకాంత్, గోపి, మరియు గ్రామ రైతులు, పశుపోషకులు పాలుగోన్నారు .



రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలిః వ్యవసాయ అధికారి మునికృష్ణ

నిడమనూరు, నవంబర్ 05(ప్రజాజ్యోతి):

రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారి మునికృష్ణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని వేంపాడు, ఎర్రబెల్లి గ్రామాల్లో నీటి కొరతపై గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిడమనూరు వ్యవసాయ అధికారి ముని కృష్ణ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అదేవిధంగా వరి సాగు సొగసు నివారించి దానికి ప్రత్యామ్నాయాంగా పంటలు పెసర, మినుము,బొబ్బర ,నువ్వులు,సాగు చేయాలని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. కార్య క్రమంలో సర్పంచ్ బుర్రి స్వాతి పరమేశ్, ఐతగోని మధు,వ్యవసాయ అధికారి రిషిత, ఏఈవో క్రాంతి, కార్యదర్శి నాగనాయక్, తదితరులు, పాల్గొన్నారు.



ఆధునిక వైద్యంతో సంతాన సమస్యలకు పరిష్కారం

- ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ విజిత రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 05(ప్రజా జ్యోతి):

సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఆందోళన చెందకుండా ఆధునిక వైద్య విధానాల ద్వారా తగిన చికిత్స పొందాలని కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ విజిత రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీహన్ హాస్పిటల్ లో సంతానం లేని దంపతుల కోసం ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానలేమి సమస్యకు మహిళలే కారణమనే అపోహ సరైంది కాదని అన్నారు.భార్యాభర్తలు ఇద్దరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సంతానలేమికి మహిళల్లోనే కాకుండా పురుషుల్లోనూ వివిధ కారణాలు ఉండవచ్చని తెలిపారు.సరైన సమయంలో వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకుంటే సమస్యకు కారణాలను గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని



అన్నారు.ఆధునిక వైద్యరంగంలో సంతాన సాఫల్యానికి అనేక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.సంతాన సమస్యలపై ఎలాంటి సంకోచం, అపోహలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శైలజ, సురేష్, స్వప్న, శ్రావ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, నవంబర్ 05, (ప్రజా జ్యోతి) :

పీఏ పల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామ పరిధి పాలపాటి తండాలో నిర్వహించిన శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.





ఈ కార్యక్రమంలో నెర్మటి సతీష్ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, వీరబోయిన ఎల్లయ్య యాదవ్, పాల్వాయి వెంకట్ రెడ్డి, మేగావత్ కిషన్ నాయక్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, నేనావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ దస్రు నాయక్, మెగావత్ రాజు, మెగావత్ బన్సీలాల్, మెగావత్ సంగు, మెగావత్ శ్రీరామ్ నాయక్, కొర్ర బాలకృష్ణ చౌహన్, రామావత్ జగన్ నాయక్, రామావత్ రవి నాయక్, రామావత్ రాజా నాయక్, రామావత్ భగవాన్ నాయక్, ఆంగోతు బోడా నాయక్, ఏకుల వెంకటయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.